# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మహానంది, పల్లె వెలుగు పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్లు పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో మన అంగన్వాడీ- మన బాధ్యత కార్యక్రమాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మీనారాయణమ్మ, కొండమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెట్ దళారీ దోపిడీని అరికట్టాలి: సీపీఐ

మహానంది, పల్లె వెలుగు బ్లాక్ మార్కెట్ దళారీ దోపిడీని అరికట్టి, ధరల భారాన్ని



తగ్గించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.రాజు డిమాండ్ చేశారు. బుధవారం మహానంది తహశీల్దార్ కార్యాలయంలో సీపీఐ మండల కార్యదర్శి సామేలు ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ సురేంద్ర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ..చిరు వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న ధరల భారాన్ని, తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోల్ డీజిల్ పై పన్నుల భారాన్ని తగ్గించి రవాణా ఖర్చులను తగ్గించాలన్నారు.ఇంధన ధరలు, రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యవసర వస్తువులు ధరలపై అదనపు భారం పడుతుందన్నారు.నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రాజేశ్వరయ్య,నాయకులు చల్లా శ్రీనివాసులు, గురుమూర్తి, దస్తగిరి, వలి, ఓబులేసు నాగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రకాల పింఛన్లకు 274 దరఖాస్తులు



దొర్నిపాడు సెప్టెంబర్ 9 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాల నుండి వివిధ రకాల పింఛన్ల కొరకు ఈనెల7వతేదీ నుండి 9వ తేదీ వరకు 274 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఏడవ తేదీ వృద్ధాప్య పింఛన్లకు 20 దరఖాస్తులు వితంతు పింఛన్లకు 7అంగవైకల్యంపింఛన్ల కొరకు4 దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు 8 వ తేదీ వృద్ధాప్య67 వితంతువు42 అంగవైకల్యం9 తేదీ 9నవృద్ధాప్య88 వితంతువు27 అంగవైకల్యం9 ఒక ట్రాన్స్ జెండర్ తో మొత్తం 274 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు, 175 వృద్ధాప్య 76 వితంతువు22 అంగవైకల్యం ఒక ట్రాన్స్ జెండర్ తెలిపారు ఈనెల 17 వరకు దరఖాస్తు చేసుకోవడానికిగడువుందన్నారు

# పాత్రికేయులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి - ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

పల్లెవెలుగు బేతంచెర్ల, సెప్టెంబర్ 09 నంద్యాల పట్టణంలో ఐ న్యూస్ ఛానల్



పాత్రికేయులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బేతంచెర్ల మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగ మధు, వేణుగోపాల్ డిమాండ్ చేశారు.ఐ న్యూస్ విలేకరులు సురేష్, నాగచంద్రలపై నమోదైన నాన్-బెయిలబుల్ కేసులను ఎత్తివేయాలని కోరుతూ మంగళవారం బేతంచెర్ల డిప్యూటీ తహశీల్దార్ మారుతికి వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టులు తమ విధులు నిర్వహిస్తున్న సమయంలో వారిపై కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.పాత్రికేయులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వెలుగోడులో జాతీయ పోషణ మాసం ప్రారంభం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 8: పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహారంపై అవగాహన పెంచడంతో పాటు జీవన విధానాన్ని ప్రోత్సహించేందుకు వెలుగోడులో 9వ జాతీయ ఆరోగ్యకరమైన పోషణ మాసం--2026 కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అబ్బిరాజు కుంట అంగన్ వాడీ నందు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో " మన అంగన్‌వాడీ -- మన బాధ్యత " అనే నినాదంతో పోషణ మాసం కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జయలక్ష్మి మాట్లాడుతూ సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నెల రోజుల పాటు పోషణ, ఆరోగ్యం, బాలల అభివృద్ధిపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహారలో చిన్నారులను నివారించి, వారి శారీరక, మానసిక వికాసానికి బలమైన పునాది వేయడమే పోషణ మాసం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన వైవిధ్యభరితమైన, ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. పిల్లల ఎదుగుదలలో తొలి దశలో అందే పోషకాహారం ఎంతో కీలకమని వివరించారు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహార సేవను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో వేడిగా వండిన పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు

ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

పోషణ, కేవలం ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజలు కలిసి పనిచేసినప్పుడే పోషకాహార లోపాన్ని సరిగ్గా నివారించగలమని జయలక్ష్మి అన్నారు.అలాగే ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి ప్రభుత్వ పథకాల ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న ఆర్థిక, ఆరోగ్య సహాయంపై కూడా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరుతున్నారు."పోషణతో ఆరోగ్యం -- ఆరోగ్యంతో అభివృద్ధి" సాధ్యమవుతుందని తెలియజేసేందుకు, పోషణ మాసం సందర్భంగా నిర్వహించే అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనీతాబాయి మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సెరినిటీ స్కూల్‌లో నాగుపాము కలకలం

**☛తరగతి గదిలోకి దూసుకొచ్చిన పాము.. భయంతో పరుగులు తీసిన విద్యార్థులు**

**☛45 నిమిషాల పాటు బయటే విద్యార్థులు.. యాజమాన్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం**




కీసర, సెప్టెంబర్ 9: పల్లె వెలుగు కీసరలోని సెరినిటీ స్కూల్‌లో నాగుపాము ప్రత్యక్షం కావడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. మూడో అంతస్తులోని పదో తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠం బోధిస్తున్న సమయంలో ఒక్కసారిగా నాగుపాము తరగతి గదిలోకి ప్రవేశించినట్లు సమాచారం. పామును చూసిన విద్యార్థులు భయంతో కేకలు వేస్తూ తరగతి గది నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పాఠశాల యాజమాన్యం స్నేక్ క్యాచర్‌కు సమాచారం అందించింది. అయితే పామును పట్టుకునేందుకు స్నేక్ క్యాచర్ వచ్చేందుకు సుమారు 45 నిమిషాల సమయం పట్టడంతో విద్యార్థులను పాఠశాల బయట ఉంచినట్లు తెలుస్తోంది. దీంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమైంది.



**ఇది మూడోసారంటున్న తల్లిదండ్రులు**

పాఠశాలలోకి నాగుపాము రావడం ఇది మూడోసారి అని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, భద్రతా చర్యలపై యాజమాన్యం మరింత దృష్టి సారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**ఫీజుల వసూలుపై ఉన్న శ్రద్ధ.. భద్రతపై లేదా?**

విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయడంపై చూపుతున్న శ్రద్ధను పాఠశాల పరిసరాల పరిశుభ్రత, భద్రతా చర్యలపై కూడా చూపించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. తరచూ విషపూరిత పాములు పాఠశాల ప్రాంగణంలోకి వస్తున్నట్లయితే కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భద్రతపై సంబంధిత అధికారులు కూడా దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అన్ని హంగులతో ఆయుష్మాన్ భవన్,

## వైద్యులు, మందులు ఎక్కడ అని ప్రశ్నిస్తున్న ప్రజలు




దొర్నిపాడు సెప్టెంబర్ 9 పల్లె వెలుగు న్యూస్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడే ఆయుర్వేదిక్ వైద్యశాలలో వైద్యులు, మందులు ,లేక మూసిన తలుపులతో దర్శనమిస్తుంది, ప్రభుత్వం సుమారు 16 లక్షల రూపాయలతోఅన్నివాంగులతోనిర్మించిన ఆయుష్మాన్ భవనం నిరుపయోగంగాతాళాలు వేసి ఎప్పుడు చూసినా మూసి ఉంటుంది, ఇది ఎక్కడో లేదు మండల కేంద్రమైన దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో వ్యాధిగ్రస్తులకు రోగులకు వైద్య సేవలతో పాటు ఆయుర్వేదికసేవలుఅవసరమని ప్రభుత్వంగుర్తించి లక్షల వెచ్చించి భవనం నిర్మించింది, కానీ అక్కడ వైద్యులు లేరు మందులు లేవు అని అక్కడికి వచ్చిన దీర్ఘకాలిక రోగులుఇబ్బందులుఎదుర్కొంటూబాధను వ్యక్తం చేస్తున్నారు గతంలో ఇక్కడఉన్న ఆయుష్మాన్ భవనంలో వైద్యులు ఉండి ప్రభుత్వం అందించే అరకొరక మందులను రోగులకు ఇచ్చి పంపేవారు చాలామంది ఆయుర్వేద ముందు పనిచేస్తున్నాయని వ్యాధిగ్రస్తులు అంటున్నారు అప్పుడప్పుడు ఒక వైద్యుడు ఇక్కడికి వచ్చి పోతుంటాడు కానీ ఆ డాక్టర్ మాకు మందులు ఇవ్వడం సేవలు చేయడని వ్యాధిగ్రస్తులు అంటున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించివైద్యున్ని వైద్య సిబ్బందిని, మందులను ఏర్పాటు చేసి ఆయుర్వేదిక విభాగము పనిచేసేలా చూసి ఆదుకోవాలని రోగులు కోరుతున్నారు,

# ఘనంగా ఆర్ఆర్ పరివార్ రెస్టారెంట్ పునఃప్రారంభం..





పాణ్యం సెప్టెంబర్ 09 పల్లె వెలుగు : మండలంలోని నెరవాడ ఆర్జీఎం కాలేజీ సమీపంలో ఉన్న ఆర్ఆర్ పరివార్ రెస్టారెంట్ పునఃప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకుడు సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని

ఆకాంక్షించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీసీ ఇందిరమ్మ, ఎన్.ఎం.డి. ఫిరోజ్ పాల్గొని రెస్టారెంట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లా?..



**జర్నలిస్టులపై అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలి.**
**సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలో ఐన్యూస్ జర్నలిస్టులపై బనాయించిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేసి, అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని సీపీఐ నంద్యాల జిల్లా సమితి డిమాండ్ చేసింది. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని టెక్కే సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ మాట్లాడారు.

?ముందస్తు నోటీసులు లేకుండానే ఐన్యూస్ జర్నలిస్టులు సురేష్ కుమార్, నాగ చంద్రుడుల ఇళ్లకు అర్ధరాత్రి వేళ వెళ్లి దొంగల మాదిరిగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమని రంగనాయుడు మండిపడ్డారు. పోలీసుల ఈ దౌర్జన్యపూరిత చర్యతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన పత్రికా రంగాన్ని, విలేకరులను ఈ విధంగా భయాందోళనలకు గురిచేయడం ఎంతమాత్రమూ సమంజసం కాదన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి స్వంత నియోజకవర్గంలోనే పత్రికా స్వేచ్ఛకే ముప్పు వాటిల్లుతుంటే, ఇక సామాన్య ప్రజలకు, బాధితులకు ఏ రకంగా న్యాయం జరుగుతుందని ఆయన నిలదీశారు.

?స్థానిక మంత్రి కుమారులు జరిపిన భూముల ఆక్రమణలు, మట్టి తవ్వకాల అక్రమాలను ఆధారాలతో వెలికితీస్తూ వార్తలు రాసినందుకే, కక్షసాధింపు ధోరణితోనే పోలీసులు ఈ కేసులు బనాయించారని సీపీఐ నాయకులు ఆ రో పి ం చా రు. కథనాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చి వివరణ కోరాలి తప్ప, వార్తలను వెనక్కి తీసుకోవాలని బెదిరించడం, మాట వినకపోతే టూటౌన్ పోలీసులు నాన్-బెయిలబుల్ కేసులు పెట్టి వేధించడం పద్ధతి కాదన్నారు. పోలీస్ అధికారులు అసలు నిజానిజాలు తెలుసుకోకుండా, అధికార పార్టీ మంత్రి చెప్పినట్లుగా వ్యవహరిస్తూ ఖాకీ డ్రెస్సుకు కలంకం తెస్తున్నారని విమర్శించారు. ఐన్యూస్ స్టాఫ్ రిపోర్టర్ బసవరాజుతో పాటు ఇతర విలేకరులను నిరంతరం బెదిరించడం ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా అపహాస్యం చేయడమేనన్నారు.

?అధికార పార్టీ నాయకులపై వచ్చిన భూ ఆక్రమణ, మట్టి తవ్వకాల ఆరోపణలతో పాటు ఈ పూర్తి వ్యవహారంపై సీబీ-సీఐడీ (సి బి-సి ఐ డి) లేదా స్వతంత్ర సంస్థ ద్వారా నిష్పాక్షిక విచారణ జరిపించాలని సీపీఐ డిమాండ్ చేసింది. నిజానిజాలు బయటపెట్టి, అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోకపోతే, జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు, ప్రజాస్వామ్యవాదులను ఏకం చేసి సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు లక్ష్మీదేవి భూమిని శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు ధనుంజయ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజిత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ సహాయ కార్యదర్శి సరోజమ్మతోపాటు అధిక సంఖ్యలో సిపిఐ ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు .

# రైతుల పట్ల కనికరం లేని కూటమి సర్కారు.

**నంద్యాల జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టండి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రైతుల మొత్తం రుణాలను రద్దు చేయాలని,
ఉచిత పంటల బీమా రైతులందరికీ వర్తింప చేయాలని,
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు.
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా విస్తృతసమావేశం జిల్లా అధ్యక్షుడు ఏ. రాజశేఖర్ అధ్యక్షతన జరిగినది. నంద్యాల జిల్లా కార్యదర్శి టి. రామచంద్రుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పరిస్థితులు తీవ్రంగా ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లసాధారణ వర్షపాతం 724.9 మిల్లీమీటర్ల కంటే 53% లోటు వర్షపాతం నమోదు అయినది, ఖరీఫ్ సీజన్లో రెండు 229230 హెక్టార్లలో సాగవ్వాల్సి ఉండగా 130039 హెక్టార్లు మాత్రమే సాగు అయింది. సాగైన పంటలలో సగభాగం పైగానే పూర్తిగా ఎండిపోయినది. 20% మీద బోర్ల వద్ద పంటలు ఉన్నా కూడా చేతికి వస్తాయా లేదా అన్న అనుమానంతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. బోర్లలో భూగర్భ జలం రోజురోజుకు పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నంద్యాల జిల్లాను ప్రకటించాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం కరువుతో అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో కరువు సమస్య గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికీ రాష్ట్ర



వ్యాప్తంగా వేసిన పంటలను ఎండిపోయాయి. ఫలితంగా రైతులు ఒక్కొక్క ఎకరా మీద 20 వేల రూపాయల వరకు పెట్టుబడి డబ్బులు మరియు ముందస్తుగా చెల్లించిన కౌలు డబ్బులు నష్టపోతున్నారు. కరువు ప్రమాణాలు ప్రకారం రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కళ్ళముందే కనబడుతుంటే, కేవలం బీమా ప్రీమియం రైతులతో కట్టించండి అని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలకు చెప్పడం తప్ప, కరువు ప్రాంతాల ప్రకటన చేయడం లేదు. కావున రైతుల తరపున నిలబడే ప్రభుత్వంగా నిరూపించుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రం లో కరువు ప్రాంతాలను ప్రకటించాలని , కరువు సహాయక చర్యలు ప్రారంభించాలి. రైతుల అన్ని రకాల రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రైతులందరికీ పంటల బీమా గుర్తింపచేసి, బీమా పరిహారం చెల్లించాలని కోరారు. అలాగే మూగజీవాలకు మేత కొరత లేకుండా ప్రభుత్వమే గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేసి ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. అలాగే అన్ని గ్రామాల్లోని పేదలకు పని కల్పించాలని, కరువు కూపన్లు పంపిణీ చేసి ఉచితంగా బియ్యం, నిత్యావసరవస్తువుల ధరలు పంపిణీ చేయాలని కోరారు. వీటి అమలు కోసం సెప్టెంబర్ 10వ తేదీ నుండి 20 తేదీ వరకు అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 25 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి .సుబ్బరాయుడు, వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిలు సురేష్, రామ్మోహన్, వీరన్న తో పాటు జిల్లాలోని అన్ని మండలాల రైతులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో నంద్యాల కలెక్టర్ తనయుడు సుదీప్ పూజలు..



పాణ్యం సెప్టెంబర్ 9 పల్లె వెలుగు : మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా గారి కుమారుడు సుదీప్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ స్వామి ఆలయ మర్యాదలతో సుదీప్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆశీర్వాద మండపంలో ఆలయ నిర్వాహకులు శేషవస్త్రాలు, శాలువాలు, పూలమాలలతో సుదీప్‌ను ఘనంగా సత్కరించారు. స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అక్కా, బావతో పాటు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పోటీపై ఎస్ డి పి ఐ ముఖ్య సమావేశం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవికి పోటీ చేయడం, పార్టీ ఎన్నికల వ్యూహం మరియు స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం తదితర అంశాలపై ఎస్ డి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో ముఖ్య




సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో ఎస్ డి పి ఐ పార్టీ బలోపేతం, వార్డు స్థాయి కమిటీల ఏర్పాటు, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, పార్టీ అభ్యర్థుల ఎంపిక మరియు చైర్మన్ పోటీకి సంబంధించిన అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకొని, ప్రజల నమ్మకాన్ని పొందే దిశగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ రాష్ట్ర నాయకులు, నంద్యాల జిల్లా నాయకులు, అసెంబ్లీ నాయకులు , ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుపై 'నిజం గెలిచింది'.. బాబు నిజాయితీ ముందు తలవంచిన కుట్రలు: గౌరు వెంకటరెడ్డి ధ్వజం

**మాధవినగర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా 53 దీపాల వెలుగుల సంఘీభావం**
**వైసీపీ కక్ష సాధింపు రాజకీయాలు బట్టబయలయ్యాయి: నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాజకీయ కక్షతో, అక్రమ కుట్రలతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా



చంద్రబాబు నాయుడును జైలుపాలు చేసిన చీకటి రోజులకు కాలం సమాధానం చెప్పిందని, చివరికి న్యాయమే గెలిచిందని టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు జరిగి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, మాధవినగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం "నిజం గెలిచింది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి గౌరు వెంకటరెడ్డి 53 దీపాలను వెలిగించి చంద్రబాబుకు ఘనంగా సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలకుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు:

రాజకీయ కక్షతోనే అక్రమ కారాగారవాసం: గత వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి, ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు నాయుడును రోడ్డు మార్గంలో కోర్టుకు తరలించి పైశాచిక ఆనందం పొందిందని మండిపడ్డారు.

నిప్పులాంటి నాయకుడు: ఏ తప్పూ చేయకపోయినా ఒక నిష్కళంక ప్రజా నాయకుడిని 53 రోజుల పాటు జైల్లో బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యక్తిత్వం నిప్పులాంటిది కాబట్టే న్యాయస్థానాలు, ఈడీ సైతం ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చి కుట్రల ముసుగును తొలగించాయని తేల్చిచెప్పారు.

ప్రజల తీర్పుతో వైసీపీకి చెంపపెట్టు: అసత్య ఆరోపణలతో నాయకుడిని వేధించిన వారికి ప్రజలు, చట్టం సరైన గుణపాఠం చెప్పాయని, ఇప్పటికైనా వైసీపీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, ప్రముఖ నాయకులు ఎన్వీ రామకృష్ణ, వాకటి మధేష్, ప్రభాకర్ యాదవ్, జవ్వాజి గంగాధర్ గౌడ్, మరెన్న, కురువ ధనుంజయ, దేవేందర్ రెడ్డి, శేఖర్ చౌదరి, డివి చంద్ర, శేష సాయి, పోలి రెడ్డితో పాటు నియోజకవర్గ టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కలం ఆగదు... గొంతు మూగబోదు! .



పల్లె వెలుగు నంద్యాల జిల్లా. నంద్యాల నియోజకవర్గంలో విలేకరులు సురేష్, బసవరాజు, నాగరాజుపై నమోదైన కేసులను వెనక్కి తీసుకోవాలని ముస్లిం హక్కుల పోరాటం సమితి జిల్లా అధ్యక్షులు కరాటి మహబూబ్ బాషా తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
ప్రజల కోసం ప్రశ్నించే జర్నలిస్టులను భయపెట్టే ప్రయత్నాలను సహించం అని తెలిపారు. విలేకరులకు మా సంపూర్ణ అండ, మద్దతు ఉంటుందని చెప్పారు.
ప్రతి జర్నలిస్ట్ సంఘం, ప్రజా సంఘం ఒక్కటిగా నిలబడాలి. పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం... నిజం కోసం నిలబడుదాం! అని శ్లోకన్స్ పలికారు.

## పప్పులు,నూనె, చెక్కెర,పెట్రోల్,గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి--సిపిఐ.

**ఫేస్నిత్యవసర సరుకుల ధరలు తగ్గించకపోతే ప్రజా ఉద్యమం చేపడుతాం**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో సిపిఐ




ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు తగ్గించాలని జరిగిన ధర్నా కార్యక్రమంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్నటువంటి నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, బియ్యం,పప్పు ఉప్పు,నూనె, చక్కెర, ధరలను తగ్గించి బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని, పెట్రోల్,గ్యాస్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ నుండి కల్పనా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగిందని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసాపురంలో మిరప పంటపై దుమ్ము..ధూళి..!

**☛ఎదుగుదల లేక..ఎండిపోతున్న పైర్లు లక్షలు పెట్టుబడి.. రైతుల ఆందోళన**



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బసాపురం గ్రామ పరిధిలోని రైల్వే ట్రాక్ సమీపాన 3 లక్షల పెట్టుబడి పెట్టి 2 ఎకరాల్లో సాగు చేసిన మిరప పండడంలేదని రైతు బి. వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టిలోడు టిప్పర్ల రవాణా సాగించేటప్పుడు ఎగిసిపడుతున్న దుమ్ముతో పంటలు ఎదుగదల లేకుండా పోతున్నాయన్నారు. దుమ్ము పేరుకు పోయిందని మిర్చి పంట అయితే పెరగకుండానే ఎండి పోతుందన్నారు. నీటి వసతి, కరెంటు లేకపోవడంతో సోలార్ ఏర్పాటు చేసుకొని ప్రత్యామ్నాయంగా పంట సాగు చేస్తున్నానన్నారు. టిప్పర్ల ద్వారా మట్టిని తరలించేటప్పుడు రోడ్డుపై దుమ్ములేకుండా నీటిని చలించడం లేదని రైతు అరోపిస్తున్నారు.లేస్తున్న దుమ్ముతో పంట పొలాల్లో ఉన్న రైతులు కూడా అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. పలు రకాల పంటలు సాగు చేశామని దుమ్ము ప్రభావం ఈ పంటలపై ఉందని రైతులు తెలిపారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## బీసీ గురుకులానికి కొత్తగొల్ల క్రిష్ణ ఎల్ఈడి లైట్స్ అందజేత

**అభినందించిన ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి**

పఠాన్ చెరు, చిన్న కంజర్ల, సెప్టెంబర్ 09 పఠాన్ చెరు మండలంలోని చిన్న కంజర్ల




గ్రామంలోగల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల,కళాశాలకు పెద్ద కంజర్ల గ్రామానికి చెందిన కొత్త గొల్ల క్రిష్ణ, గురుకుల పాఠశాల, అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా పాఠశాలకు ఎల్ ఈడిలైట్లను ప్రిన్సిపాల్ బోళ్ల స్రవంతి ఆధ్వర్యంలో లైట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఆర్సిఓ రాజేశం, మరియు పాఠశాల సిబ్బంది. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ అనిల్ కుమార్,డిప్యుటీ వార్డెన్ రాజస్వామి, ఉపాధ్యాయులు ఏసురత్నం, దేవులపల్లి రమేశ్,పాఠశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియపై ఎంపీడీవో పరిశీలన



పల్లెవెలుగు బేతంచెర్ల, సెప్టెంబర్ 09: మండలంలోని ముద్దవరం, కొలుములపల్లి గ్రామపంచాయతీలను ఎంపీడీవో ఎం. ఫజల్ రెహమాన్ బుధవారం సందర్శించారు.
గ్రామ పంచాయతీల పరిపాలన, కొత్త పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల స్వీకరణ, అర్హతల పరిశీలన, జతచేయాల్సిన ధ్రువపత్రాలు, రికార్డుల నిర్వహణపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హుల నుంచి మాత్రమే దరఖాస్తులు తీసుకోవాలని, పరిశీలనలో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను అందుబాటులో ఉంచాలన్నారు.
పింఛన్ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని, సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. దరఖాస్తు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.
కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యపై వెంటనే స్పందించిన ధనాపురం ఉదయ్

**● మణికుర్తి--కమ్మరచేడు రూట్‌లో సాయంత్రం వేళ సమయానికి బస్సులు నడపాలి. ● ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ప్రత్యక్షంగా ఫోన్ లో సంప్రదింపు. ● సమస్య పరిష్కరిస్తామని అధికారుల హామీ.**

ఆదోని (పల్లె వెలుగు): మణికుర్తి నుంచి కమ్మరచేడు వెళ్లే విద్యార్థులకు సాయంత్రం వేళ సమయానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ దృష్టికి తీసుకువచ్చారు.
విద్యార్థుల సమస్యను తెలుసుకున్న ధనాపురం ఉదయ్ వెంటనే స్పందించారు. విద్యార్థుల సమక్షంలో ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ప్రత్యక్షంగా ఫోన్ చేసి సమస్యను వివరించారు. సాయంత్రం వేళ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా సమయానికి బస్సులు నడిపించాలని, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తగిన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.



దీనిపై స్పందించిన ఆర్టీసీ అధికారులు విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తామని, సాయంత్రం వేళ సమయానికి విద్యార్థులకు బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారమే డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ లక్ష్యమని, విద్యార్థులకు రవాణా సౌకర్యంతో పాటు విద్యారంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.

## ఘనంగా దాతల సహకారంతో నిర్మించిన కళ్యాణమండపం ప్రారంభం.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరంలోని పడమటి వీధిలో వెలసిన శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తుల విరాళంతో సుమారు రూ15 లక్షల తో నిర్మించిన కళ్యాణ మండపాన్ని బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ పూజారి శివ, మరియు గ్రామ పెద్దలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారణాసి గోపి శర్మ మాట్లాడుతూ ప్రతాప రుద్ర ఆంజనేయ స్వామి ఆలయమునకు పూర్వం నుంచి ఎంతో ప్రతిష్ట ఉందన్నారు. ప్రతాపరుద్ర మహారాజు పరిపాలించే కాలంలో ఆలయాన్ని నిర్మించినట్లు ఆనవాళ్లు చెబుతున్నాయన్నారు. ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో బాల వీరప్ప మరియు గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఆలయం పునర్నిర్మించడం జరిగిందన్నారు. అప్పటినుంచి భక్తులు ఆలయంలో ధూప దీప నైవేద్యాలతో ఆలయం విరాజిల్లుతూ వచ్చిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో రుద్రవరంలో కాపురం ఉంటూ వృత్తిరీత్యా బెంగళూరులో స్థిరపడినటువంటి బోయ చెన్నయ్య ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి ఆలయంలో కళ్యాణ మండపం లేకపోవడంతో శు భకార్యములు చేసుకోవాలంటే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గ్రహించి కళ్యాణ మండప నిర్మాణానికి తన వంతు సహాయంగా అక్షరాల రూ8 లక్షల రూపాయల విరాళము ఇచ్చి





తమ భక్తిని చాటుకున్నారు. అందుచేత గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యులు బోయ చెన్నయ్య కుటుంబ సభ్యులతో కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేయించారని ఆయన అన్నారు. అదేవిధంగా ఆలయ సమీపాన భోజనశాల సౌకర్యార్థం రెడ్డి పల్లె ఎద్దుల పుష్పరాజు– అలీసమ్మ దంపతులు రేకుల షెడ్డు నిర్మాణం నిమిత్తము తమ వంతు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఆంజనేయస్వామి పై భక్తితో ఆసక్తి కలిగిన భక్తులు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా అర్చకులు వారణాసి గోపి శర్మ మరియు గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి శివ, గ్రామ పెద్దలు ఎల్.వి రంగనాయకులు, అల్లాడి శేఖర్,నల్లగట్ల వెంకటేశ్వర్లు, నల్లగట్ల సత్యనారాయణ, వంకధారా శ్రీనివాసులు, ఈడిగ కానాల వెంకట నరసింహులు, బోయ ఓబులేసు, రజాక్, బొంత కాశయ్య ,ఆంజనేయ స్వామి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

రుద్రవరం. పల్లె వెలుగు : ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రవరంఏపీ మోడల్ స్కూల్ ఆ జూనియర్ కాలేజ్ లో విద్యార్థినులకు సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) పై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించిన కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత, హెచ్ పి వి వ్యాక్సిన్ అవసరంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. విద్యార్థినులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని, ఆరోగ్య సంబంధిత విషయాలపై




సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.
ఈ కా
ర్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రజనీ,చైర్మన్ ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులకు అవగాహన కల్పించిన నిర్వాహకులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది. “అవగాహనే ఆరోగ్యానికి తొలి అడుగు -- ముందస్తు జాగ్రత్తలతో సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చు.”

## చంద్రబాబు 53 రోజుల నిర్బంధానికి గుర్తుగా ‘నిజం గెలిచింది’ కార్యక్రమం

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :- తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 53 రోజుల పాటు జైలు నిర్బంధంలో ఉన్న ఘటనను గుర్తు చేసుకుంటూ టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ‘నిజం గెలిచింది’ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమం నిర్వహించారు.
2023 సెప్టెంబర్ 9న చంద్రబాబు నాయుడిని అప్పటి ప్రభుత్వం స్కిల్



డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేయగా, అనంతరం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో 53 రోజుల పాటు ఉన్నారు. ఈ ఘటనను టీడీపీ శ్రేణులు రాజకీయ కక్షసాధింపు, అక్రమ అరెస్ట్‌గా పేర్కొంటూ అప్పట్లో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. చంద్రబాబుకు ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ఎవరూ దెబ్బతీయలేకపోయారని, కష్టకాలంలో రాష్ట్రంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు ఆయనకు అండగా నిలిచారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. చివరకు న్యాయపరమైన ప్రక్రియలో చంద్రబాబు బెయిల్‌పై, విడుదలయ్యారని గుర్తుచేశారు. చంద్రబాబు అరెస్టు జరిగిన రోజును గుర్తు చేసుకుంటూ 53 దీపాలు వెలిగించి, ఆ ఘటనను ప్రజలకు గుర్తుచేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర, పారదర్శక రెవెన్యూ సేవలు అందించాలి.

## రెవెన్యూ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.

- ప్రభుత్వ భూముల పరిరక్షణకు సమగ్ర డేటా సిద్ధం చేయాలి.
- భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలి.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత సత్వరంగా, పారదర్శకంగా అందించడంతో పాటు భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో కలిసి జిల్లా రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 22ఏ నిషేధిత భూముల జాబితా, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రీ-సర్వే, రెవెన్యూ-1 సేవలు, హౌసింగ్ ఫర్ ఆల్, భూసేకరణ, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్, ఓఆర్‌సిఎంఎస్ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు.

### ఇళ్ల స్థలాల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా మొత్తం 17,574 దరఖాస్తులు అందగా, జాయింట్ కలెక్టర్ లాగిన్ ప్రకారం 5,355 దరఖాస్తులు అర్హత పొందగా, 7,627 అనర్హత పొందాయని... మరో 4,592 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, పెండింగ్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గతంలో 327 గ్రామాల్లో 589 లేఅవుట్లను ఏర్పాటు చేసి మొత్తం 81,588 ప్లాట్లను 4,830.365 ఎకరాల్లో అభివృద్ధి చేయగా ఇందులో 4,548 ఎకరాల ప్రభుత్వ భూమిని వినియోగించగా, 282.30 ఎకరాల ప్రైవేట్ భూమిని సేకరించేందుకు రూ.37.60 కోట్లు ఖర్చు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
కొత్త మార్గదర్శకాల మేరకు ఇళ్ల స్థలాల కేటాయింపు జనవరి 2025 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాత విధానంలో కేటాయించిన 1.5 సెంట్లు, 1 సెంటు స్థలాల్లోనే ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు సిద్ధంగా ఉంటే వాటినే కొనసాగించాలని, కొత్త విధానం ప్రకారం ఎక్కువ స్థలం కోరుకునే లబ్ధిదారుల కోసం ఖాళీగా ఉన్న ప్లాట్లలో పక్కపక్కనే ఉన్న రెండు ప్లాట్లను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

### ప్రభుత్వ భూముల పూర్తి వివరాలు సిద్ధంగా ఉండాలి

ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల పూర్తి వివరాలు రెవెన్యూ అధికారుల వద్ద ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, అసైన్‌మెంట్ భూములు, వాగులు, వంకలు, కొండలు, అబ్జెక్షనబుల్, అన్‌అబ్జెక్షనబుల్ పోరంబోకు భూములతో పాటు ఖాళీగా ఉన్న భూములు, ఆక్రమణలు, కోర్టు వివాదాల్లో ఉన్న భూముల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు. యానిమల్ కాంప్లెక్స్, వెల్‌నెస్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు అవసరమైన భూములను ముందుగానే గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన 5 నుంచి 7 ఎకరాల భూమిని గుర్తించి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి 15 రోజుల్లో ప్రతిపాదనలు పంపాలని పాణ్యం తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. సేకరించిన భూముల సమాచారాన్ని ఎన్ఐసి పోర్టల్‌లో అందుబాటులో ఉంచడం ద్వారా పరిశ్రమలు, వివిధ ప్రాజెక్టుల స్థాపనకు అనువైన భూముల వివరాలు పారిశ్రామికవేత్తలు, సంస్థలకు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

### భూ సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనం పెంచాలి - జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

జిల్లాలో ప్రతి వారం పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీలలో 10 నుంచి 20 వరకు డాటెడ్ ల్యాండ్స్, 22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటున్నాయని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో తహసీల్దార్లు, ఆర్డీఓలు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలోనే సమస్యలను పూర్తిగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఆరు నెలలకు మించి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను గుర్తించి, అవసరమైన స్థాయిలో క్లియరెన్స్ పొందాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల ఫైళ్ల పురోగతిని సమీక్షించి, ప్రజల సమస్యలు అనవసరంగా జాప్యం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.
డాటెడ్ ల్యాండ్స్‌కు సంబంధించిన సమస్యలను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని నిర్ధారించుకోవాలని స్పష్టం చేశారు. గ్రామం, సర్వే నంబర్ ఆధారంగా భూమి సరిహద్దులు, స్వభావం, ఆక్రమణలు, నీటి వనరులు తదితర అంశాలను ముందుగానే పరిశీలించేందుకు అందుబాటులో ఉన్న డిజిటల్ వనరులను అధికారులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. భూమికి సంబంధించిన ఎన్ఏడి, అలినేషన్, ఇతర ప్రతిపాదనలు వచ్చినప్పుడు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లే ముందే సంబంధిత భూమి పరిస్థితిని పరిశీలించడం ద్వారా సమయం ఆదా అవుతుందని తెలిపారు.





### 'గుడ్ ప్రాక్టీసెస్'గా ఉత్తమ పరిష్కార విధానాల నమోదు

తహసీల్దార్లు, మండల సర్వేయర్లు తమ స్థాయిలో పరిష్కారం కాని కనీసం మూడు ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కార మార్గాలతో నివేదిక సమర్పించాలని జేసీ ఆదేశించారు.
రెవెన్యూ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించిన ఉత్తమ విధానాలను 'గుడ్ ప్రాక్టీసెస్'గా నమోదు చేసి ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాలని సూచించారు. ప్రజలు ఒకే సమస్యపై పదేపదే పిజిఆర్ఎస్‌కు వచ్చే పరిస్థితి లేకుండా మండల, డివిజన్ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో డిఆర్ఓ రాముినాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ శ్రీరామ్, ఆర్డీఓలు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# జర్నలిస్టుల అరెస్టు అక్రమం, అన్యాయం...

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తీవ్ర ఆగ్రహం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఐ టీవీ న్యూస్ జర్నలిస్టులు నాగచంద్రుడు, సురేష్‌లను అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడాన్ని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తీవ్రంగా ఖండించారు. బాధిత జర్నలిస్టుల కుటుంబాలను పరామర్శించి, వైఎస్సార్‌సీపీ తరపున పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.





అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నేతల అప్రజాస్వామిక చర్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు:
రాజకీయ ఒత్తిళ్లతో అర్ధరాత్రి దాడులు... ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన జర్నలిస్ట్ లపై రాజకీయ నాయకుల ఒత్తిడితో పోలీసులు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇళ్ల తలుపులు బద్దలు కొట్టే విధంగా భయాందోళనలు సృష్టించి అరెస్టు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేయడానికి జర్నలిస్టులేమైనా ఉగ్రవాదులా?, దేశద్రోహులా? అని ప్రశ్నించారు.
మంత్రి ఫరూక్ తనయులపై ఐ టీవీలో వచ్చిన 'లోగుట్టు' కథనంలో ఉన్న విషయాలు నిజాలు కావా? అని ప్రశ్నించారు. అధికారిక సమావేశాల్లో మంత్రి కుమారులు పాల్గొంటున్నారనడానికి ఆధారాలు ఉన్నాయని, ప్రజాప్రతినిధులపై వార్తలు రాయడం జర్నలిస్టుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలే తప్ప, కిడ్నాప్ చేసినట్లు ఎత్తుకెళ్లడం సరికాదన్నారు.
ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కూటమి ప్రభుత్వం.. కూటమి పాలనలో ప్రశ్నించే ప్రతి ఒక్క గొంతును నొక్కి పెట్టడం సరికాదన్నారు విమర్శించారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలను, విలేకరులను వరుసగా వేధిస్తున్నారని.. ఆళ్లగడ్డలో రమణ, నంద్యాలలో జాకీర్ వంటి జర్నలిస్టులపై గతంలో జరిగిన దాడులను ఈ సందర్భంగా గుర్తుచేశారు.
పోలీసులు స్వతంత్రంగా వ్యవహరించకుండా ప్రభుత్వ తొత్తులుగా మారి పావులుగా ఉపయోగపడటం సిగ్గుచేటన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో చూపని దూకుడును, జర్నలిస్టులను వేధించడంలో చూపడం దారుణమని, పోలీసు వ్యవస్థ తమ స్వతంత్రతను కోల్పోవడం శోచనీయమని పేర్కొన్నారు.
జర్నలిస్టులపై వేధింపులు ఆపి, వెంటనే వారిపై మోపిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలోనే ప్రజలే ఈ అరాచక పాలనకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

---

# దివ్యాంగుల కొత్త పింఛన్

## గడువు ఈనెల 30 వరకు పొడిగించాలి

పల్లెవెలుగు బేతంచెర్ల, సెప్టెంబర్ 09: రాష్ట్ర కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్ల దరఖాస్తు




గడువును ఈనెల 30 వరకు పొడిగించాలని స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పీట్ల మద్దిలేటి, బి.రాముడు ప్రభుత్వాన్ని కోరారు.
బుధవారం వారు మాట్లాడుతూ.. మండల, క్షేత్రస్థాయి అధికారులు అర్హులైన ప్రతి దివ్యాంగులకు న్యాయం జరిగేలా పింఛన్లు మంజూరు చేయాలన్నారు. దరఖాస్తుదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గడువు పొడిగించి ప్రతి ఒక్కరికి సమాన అవకాశం కల్పించాలని కోరారు. గతంలో 2025లో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్న దివ్యాంగులకు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల నుంచి ఇప్పటివరకు సదరం మెడికల్ సర్టిఫికెట్లు రాలేదని, పెండింగ్‌లో ఉన్న సర్టిఫికెట్లను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు కొన్ని నిబంధనలను సడలించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు రామ మోహన్, రామాంజనేయులు, శకుంతల, సురేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


---

# బేజారెత్తిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 9: నిజం



గెలిచింది అన్న కార్యక్రమంతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి టిడిపి కార్యకర్తలు సంబరాలు చేసుకుంటుండగా, అప్రకటిత విద్యుత్ కోతలతో బండి ఆత్మకూరు మండల వినియోగదారులు చీకట్లో మగ్గిపోతున్నారు. గత నాలుగు రోజులుగా మండలంలో ఇదేవిధంగా విద్యుత్ అధికారులు కోతలు విధిస్తూ ఉండటంతో ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎల్నినో ప్రభావం కారణంగా పగలు ఉక్కపోతలతో అల్లాడిపోతున్న ప్రజలకు, విద్యుత్ అధికారులు విధిస్తున్న విద్యుత్ కోతలు రాత్రిపూట చుక్కలు చూపిస్తున్నాయి.




పగటిపూట అడపాదడపా గా కూలి పనులకు వెళ్లి పొట్ట పోసుకుంటున్న సామాన్య ప్రజలకు రాత్రిపూట విధిస్తున్న కరెంటు కోతలు వారిని మరింత ఇబ్బంది పెడుతున్నాయి. సామాన్య మహిళలు రాత్రిపూట చరవాణిల ద్వారా వంట చేసుకుంటూ అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు దోమలు కూడా ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పసిపిల్లలు వృద్ధులు, మహిళలు రాత్రిపూట కరెంటు లేక పోవడంతో వారు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. పల్లె ప్రాంతాలలో ప్రతిరోజు రాత్రిపూట విద్యుత్ సరఫరాను లోడ్ రిలీఫ్ పేరుతో నిలిపివేస్తున్నారు. పట్టణాలలో మాత్రం యధావిధిగా విద్యుత్ సరఫరాను అమలు చేస్తున్నారు. పల్లె ప్రాంతాల ప్రజలు విద్యుత్తు అధికారులకు బిల్లులను చెల్లించడం లేదా? అలాంటప్పుడు సరఫరాను ఇవ్వడంలో ట్రాన్స్కో అధికారులు ఎందుకు పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోడ్ రిలీఫ్ పేరుతో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్న ట్రాన్స్కో అధికారులు, ఈ విధానాన్ని పగటిపూట అమలు చేస్తే తప్పేమిటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ట్రాన్స్కో అధికారిని ప్రశ్నిస్తే వస్తుందిలే బ్రదర్! అంటూ సమాధానం ఇస్తూ ఉండటం కొసమెరుపు.

---

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం హర్షణీయం

ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసే




వినాయక చవితి మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించడం హర్షణీయమని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. వినాయక చవితి మండపాలకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల నిర్వాహకులపై పడే ఆర్థిక భారం కొంతవరకు తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి స్వాగతిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల పండుగలు, ఉత్సవాలకు అవసరమైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని నూర్ అహ్మద్ ఆకాంక్షించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం సమాన దృష్టితో నిర్ణయాలు తీసుకోవడం సామాజిక ఐక్యతకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

## పెరిగిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి - సీపీఐ

పల్లెవెలుగు బేతంచెర్ల, సెప్టెంబర్ 09: నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సీపీఐ




నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం బేతంచెర్ల పాత బస్టాండ్‌లో ఆందోళన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూరగాయలు, పప్పులు, వంటనూనె, బియ్యం, పాలు తదితర నిత్యావసర ధరలు రోజురోజుకు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని, వ్యాపారుల అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యావసరాలపై జీఎస్టీ భారం తగ్గించాలని, పేదలకు సబ్సిడీపై వస్తువులు అందించాలని కోరారు. వెంటనే ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీరాములు, సోమన్న, మధు, ప్రదీప్, గౌరీ ఉదయ్, బాలు, ఖదీర్, పెద్ద గోపి, రాముడు, మహబూబ్, ఎల్లకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు సీఏజీఎల్ స్కాలర్షిప్ ల పంపిణీ

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ సంస్థ అండగా నిలిచింది. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా



ఎమ్మిగనూరు, నంద్యాల, బద్వేలు ప్రాంతాల్లో 'గ్రామీణ విద్యా ఉపకార వేతనాల' పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమానికి కర్నూలు జిల్లా అదనపు పోలీసు అధికారి హుస్సేన్ పీరా చేతుల మీదుగా అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల అభివృద్ధికి సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం, వారి చదువులకు ఆర్థిక సహకారం అందించడం, ఉన్నత విద్య వైపు వారిని నడిపించడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాంతీయ నిర్వాహకుడు కె. గౌస్ పీర్, ప్రాంతీయ నిర్వాహకులు కార్తీక్, లక్ష్మీకాంత్ రెడ్డి, రామాంజనేయులు, ఏపీ--తెలంగాణ బాధ్యులు ఆరిఫుల్లా తదితరులు పాల్గొన్నారు. ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు 53 రోజుల జైలు జీవితానికి మూడేళ్లు పూర్తి..

పాణ్యం, సెప్టెంబర్ 09 పల్లె వెలుగు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో 53 రోజుల పాటు జైలులో ఉన్న ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాణ్యం మండలంలోని అన్ని గ్రామాలలో నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు నాయుడు ఎదుర్కొన్న పరిణామాలను గుర్తు చేసుకున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆయన ధైర్యంగా, నిబద్ధతతో ప్రజల కోసం పోరాడారని పేర్కొన్నారు. న్యాయం, నిజాయితీ చివరకు గెలుస్తాయనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ గురైన కుటుంబాన్ని ఆదుకుంటాం మండల అధ్యక్షుడు సురేష్

గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 9 షార్ట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయిన అన్ని పోగు



నరసమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామని టిడిపి మండల అధ్యక్షుడు నాగలాపురం సురేష్ తెలిపారు, ఈ సందర్భంగా నాగలాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసముంటు షార్ట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయిన అన్నే పోగు నరసమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు,, ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం నర్సమ్మ కుటుంబం ఇంటికి తాళం వేసి ఉపాధి పనులకు వెళ్లడంతో ఉదయం 10 గంటల సమయంలో రేకుల షెడ్డు లో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి మంటలకు ఇంట్లో ఉన్న వంట సామాగ్రి బీరువా వంట సరుకులతో పాటు ఇంటి నిర్మాణం కోసం తెలుసుకున్న ఏడు లక్షల రూపాయలు తోపాటు ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం డబ్బులు కూడా బీరువాలో పెట్టడంతో మంటలకు బీరువాతో పాటు నగదు కూడా మంటలకు ఆహుతి అయిపోయాయని, విషయాన్ని పెద్దలు కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి, ఎమ్మెల్యే దస్తగిరి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయంతో నరసమ్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు

# ఈత కల్లు దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలి,

- వన్నిగుడలో కొత్తగా గీసిన ఈత కల్లు రాత్రికి రాత్రే మాయం చేస్తున్న కేటుగాళ్ళు,
- కల్లుగీత (గౌడ) కార్మికుల ఆవేదన చెందుతున్న
- యాదయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్.
- అధికారులు దృష్టి సారించి గౌడన్నలకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.



కీసర : పల్లె వెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా కీసర అనుబంధ గ్రామం వన్నిగూడ గ్రామంలో ని వ్యవసాయ పొలాలలో కల్లుగీత గౌడకార్మికులు కొత్తగా (ఈదులు) ఈత చెట్లు గీసి కల్లు సేకరిస్తు, జీవనోపాధి. పొందుతున్నారు. గౌడన్నలు రోజులాగే సాయంత్రం ఈదులను గీసి, చెట్టుకు కుండలు కట్టి ఇంటికివెళున్నారు. ఈతకల్లుపై కన్నేసిన కొందరు దుర్మార్గులు రాత్రివేళ ఈతచెట్ల వద్దకు వెళ్లి గీసిన కల్లును దొంగతనంగా తీసుకెళ్తున్నరని గౌడ కార్మికులు ఆవేదన వ్యక్తం చేసారు. రోజంతా కష్టపడి చెట్లను గీసి సాయంత్రం ఇంటికి వెళ్లిన అనంతరం, రాత్రి సమయంలో దొంగలు వచ్చి కల్లును ఎత్తుకెళున్నారని, దీంతో తమ శ్రమకు ఫలితం లేకుండా పోతోందని గౌడన్నలు వాపోతున్నారు. ప్రతిరోజూ ఉదయం అక్కడికి వెళ్లిచూస్తే కల్లు కనిపించకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నామని తెలిపారు. ప్రాణాలు పణంగా పెట్టి ఈదులను గీసి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన కల్లును అందిస్తున్న తమకు ఇలా జరగడం చాలా బాధాకరం అని అన్నారు.

తమ జీవనోపాధికి గండికొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గౌడన్నలు కోరుతున్నారు. దొంగతనాలను అరికట్టేందుకు అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని గౌడ కార్మికులు కోరుతున్నారు. ఇకపై ఇలాంటి దొంగతనాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని గీత కార్మికులు హెచ్చరించారు. ఈ రోజు నుంచి రాత్రివేళ ఈత చెట్ల వద్ద నిఘా పెంచి, గస్తీ నిర్వహిస్తామని , కల్లు దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు కఠిన చర్యలు చేపడతామని గౌడ కార్మికులు స్పష్టం చేశారు. స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన కల్లును అందిస్తున్న గౌడన్నలకు ఇలా జరగడం బాధాకరం



అన్న వన్నిగుడ గ్రామస్థులు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండ, కల్లు దొంగతనానికి పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా వదిలేదిలేదన్నారు. రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహించి గౌడన్నల కష్టానికి తోడుగా ఉంటామని పేర్కొన్నారు.

# 53 దీపాలతో 'నిజం గెలిచింది' కార్యక్రమం

- చంద్రబాబు 53 రోజుల జైలు జీవితానికి మూడేళ్లు పూర్తి.
- పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి.

**ఆదోని (పల్లె వెలుగు):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో 53 రోజుల పాటు జైలులో ఉన్న ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆదోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపారు. ఈ సందర్భంగా 53 దీపాలను వెలిగించి నిజం, న్యాయం, ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. సెప్టెంబర్ 9వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆదోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

పార్టీ కార్యాలయంలో కార్యక్రమం ముగిసిన అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ వార్డులు, గ్రామాల్లో 53 కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలియజేయాలని పార్టీ నాయకులు కోరారు. ఆయా కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలను







పార్టీ కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కార్యకర్తలే పార్టీకి కొండంత బలం: మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

**స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలి**

**పరిశ్రమల్లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగాలు ఇవ్వాలి**

**ఘనంగా పాణ్యం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాజకీయాల్లో పదవులు, ప్రభుత్వాలు శాశ్వతం కాదని, ప్రజలే అంతిమ నిర్ణేతలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కల్లూరు అర్బన్ పరిధిలోని ముజాఫర్ నగర్ ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో పాణ్యం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆయన అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, కష్టకాలంలో కూడా తనకు అండగా నిలిచిన కార్యకర్తలే తన బలమని, వారి నమ్మకానికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గతంలో పార్టీ శ్రేణులు ఎదుర్కొన్న ఇబ్బందులు తనకు తెలుసని, సమయం వచ్చినప్పుడు కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు విభేదాలు వీడి ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ, డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అనుమానాస్పద అంశాలపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులపై కేసులు బనాయించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని







మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని, అయితే భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు, స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మిగిలిన 30 శాతం ఇతర ప్రాంతాల వారికి ఇవ్వాలని, స్థానికులకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు గ్రామస్థాయి నుంచి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై, రైతుల పక్షాన, నిరుద్యోగ యువత కోసం నిరంతరం పోరాడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

